క్లుప్తంగా

జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి



సిరికొండ: మలేరియా, డెంగీ వంటి వైరల్ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారంరాథోడ్ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సోమవారం సీజనల్ వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించారు. రాథోడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి వ్యాధుల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ అరవింద్, హెచ్‌ఈవో సలీం, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంబీటీ అభ్యర్థి నామినేషన్

ఖలీల్‌వాడి: నిజామాబాద్ అర్బన్ ఎంబీటీ అభ్యర్థిగా మహమ్మద్ జహిరొద్దీన్ సోమవారం నామినేషన్ దఖాలు చేశారు. నామినేషన్ వేసిన తర్వాత ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.

బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలి



సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: యువతను మోసం చేస్తు నిరుద్యోగులను బలి తీసుకున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి నిరుద్యోగులు, యువత సిద్ధం కావాలని టీవీయూవీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్‌లాల్‌సింగ్ అన్నారు. నగరంలో సోమవారం టీవీయూవీ, టీజీవీపీ, గిరిజన విద్యార్థి సంఘం, తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుద్యోగులు, నిరుద్యోగుల కుటుంబాలను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వ తీరును త్వరలో బూత్ స్థాయిలో ప్రచారం చేస్తామని తెలిపారు. నాయకులు జైత్రాం రాథోడ్, కళ్యాణ్, సుభాష్, సందీప్ పాల్గొన్నారు

నూతన కార్యవర్గం ఎన్నిక



మోపాల్: మండలకేంద్రంలో సోమవారం మండల ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడిగా దేవేందర్ (మంచిప్ప), ప్రధాన కార్యదర్శిగా సతీష్ (బాడ్సి), ఉపాధ్యక్షుడిగా గంగాధర్ (నర్సింగ్‌పల్లి), సాయిలు (ముదక్‌పల్లి), తదితరులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి మాట్లాడుతూ.. ముదిరాజ్‌లపై బీఆర్‌ఎస్, బీజేపీలు కపట ప్రేమ చూపిస్తున్నాయని ఆరోపించారు. ముదిరాజ్‌లందరూ సమిష్టిగా ఉండి సమస్యలు, ఆశయాలను సాధించుకుందామని పిలుపునిచ్చారు. మండలంలోని ముదిరాజ్ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలపై డేగ కన్ను



ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అనేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో తమ నిఘా సిబ్బంది ఉపయోగిస్తున్న వాహనంపై కెమెరాను ఏర్పాటు చేసింది. ఈ కెమెరా 360 డిగ్రీలు తిరుగుతూ రికార్డు చేస్తుంది. దీంతో తనిఖీల సమయంలో లభించే నగదు, వస్తువుల వివరాలు లైవ్‌లో చూడగలుగుతారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయం

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నగరంలో ఇంటింటికీ ప్రచారం



గాయత్రినగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. సమైక్య పాలనలో విధ్వంసానికి గురైన తెలంగాణ రాష్ట్రాన్ని స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. నగరంలోని గాయత్రి నగర్‌లో సోమవారం ఆయన ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిజామాబాద్ నగరం సుందరంగా మారిందన్నారు. నగర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న బీఆర్‌ఎస్‌కు మరోసారి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మేయర్ నీతూకిరణ్, మాజీ కార్పొరేటర్ యెనుగందుల మురళి, గుజ్జెటి వెంకట నర్సయ్య, సత్యపాల్, ధర్మపురి, కస్తూరి గంగరాజు తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక..

నగరంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నాగారం 300 క్వార్టర్స్ వైశ్య సంఘం నాయకులు పెద్ది మహేష్, శ్రీనివాస్, 100మంది సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే 33వ డివిజన్‌కు చెందిన 200 మంది మహిళలు బీఆర్‌ఎస్‌లో చేరారు. మేయర్ నీతూకిరణ్, సిర్ప రాజు, మాదని శ్రీధర్, రవికుమార్, శ్రీను, జగన్, కసుబా సంపత్, గారిపల్లి ప్రవీణ్, అంబాదాస్, నవీద్ ఇక్బల్, అబ్దుల్ కుద్దుస్, అక్బర్ హుస్సేన్, బబ్బు, సగ్గి విజయ్ పాల్గొన్నారు.



వైశ్య సంఘం నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే



45వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ఆకుల హేమలత శ్రీనివాస్

ఆశీర్వదించండి.. అండగా ఉంటా..

- నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

సుభాష్‌నగర్: 'మీ అందరిలో ఒకడిగా ఉంటూ ఎన్నో ఏళ్లుగా మీ మధ్యలో ఉన్న వాడిని.. అన్ని విధాలుగా సహకరించారు.. ఒకసారి ఆశీర్వదించండి.. అండగా, అందుబాటులో ఉంటాను' అని బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని క్లాత్ మర్చంట్‌భవన్‌లో సోమవారం వస్త్ర వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్‌ఎస్ పాలనను చూశారని, ఒకసారి బీజేపీ ప్రభుత్వానికి అవకాశమివ్వాలని కోరారు. నగరాన్ని సుందరీకరణ చేసి చూపిస్తానని, ఎక్కడ అవినీతి, కమీషన్లకు ఆస్కారం లేకుండా నిజాయితీగా పని చేస్తానని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం ముద్ర లోన్ ప్రవేశపెట్టి ఎంతోమందికి ఉపాధి కల్పించిందని గుర్తుచేశారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. వస్త్ర వ్యాపారులు సూర్యనారాయణను ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడు ఎల్‌వీఆర్ ప్రసాద్, బోగా రమేష్, నోమన్, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.



వస్త్ర వ్యాపారులతో మాట్లాడుతున్న ధన్‌పాల్

'రూరల్'లో హ్యాట్రిక్ విజయం సాధిస్తాం





కులాస్‌పూర్‌లో మాట్లాడుతున్న జెడ్పీటీసీ జగన్.. బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో బాజిరెడ్డి జగన్

మోపాల్: రాబోయే ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్‌లో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రజలంతా బాజిరెడ్డి గోవర్ధన్‌కు అండగా ఉన్నారని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. మండలంలోని కులాస్‌పూర్‌లో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జగన్ మాట్లాడుతూ.. బంగారు తెలంగాణ బీఆర్‌ఎస్, సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. ప్రజలు మరోసారి బీఆర్‌ఎస్‌కు ఓటేయాలని కోరారు. నాయకులు శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, సాయిరెడ్డి, కన్నీరాం, నరేష్ నాయక్, గంగారెడ్డి, అజీమ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

డిచ్‌పల్లి: మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు సుమారు 30మంది, గొల్లపల్లి గ్రామానికి చెందిన శ్రీకృష్ణయాదవ్ యూత్ సభ్యులు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. నగరంలోని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి నివాసంలో ఆయన తనయుడు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు రాజేందర్, రఘుపతి, కుమార్, ప్రణీత్, రాకేష్, సర్పంచ్ గుడాల లింగం, ఉపసర్పంచ్ రాజలింగం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు మేలు





జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి.. పార్టీలో చేరిన వారితో భూపతిరెడ్డి

- ఆరు గ్యారంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తాం
- రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే మేలు జరుగుతుందని, పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని అరుంధతి ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఆయన పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. సిలిండర్ రూ.500రే అందజేస్తామని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు. పింఛన్‌ను రూ.4వేలకు పెంచుతామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. నాయకులు నగేష్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, ముప్ప గంగారెడ్డి, శేఖర్‌గౌడ్, చిన్నారెడ్డి, వసంత్‌రావు, లక్ష్మణ్, వినోద్, నరేష్, భాస్కర్‌రెడ్డి, సాయరెడ్డి, నవీన్‌గౌడ్, గంగాధర్, సంతోష్, శ్రీనివాస్, వెంకటేష్ ఉన్నారు.

పార్టీలో మాజీ సర్పంచ్ చేరిక..

జక్రాన్‌పల్లి: మాజీ సర్పంచ్ కాట్‌పల్లి నర్సారెడ్డి, కలిగోట్ మాజీ సర్పంచ్ గణపతి, బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి భూపతిరెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నర్సారెడ్డి ఆధ్వర్యంలో 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కంజర్ గ్రామస్తులు..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ గ్రామానికి చెందిన 100 మంది గ్రామస్తులు, మహిళలు నాయకులు ప్రవీణ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం వారికి నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి తన నివాసంలో కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు బాడ్సి శేఖర్ గౌడ్, గంగారెడ్డి, రమేష్, చిన్నారెడ్డి, దశరథ్, పోతన్న పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ గ్రామంలో సోమవారం రేణుక ఎల్లమ్మ ఆలయ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ వీ గంగాధర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మంగళవారం అమ్మవారికి బోనాలు సమర్పిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ దశగౌడ్ పేర్కొన్నారు. గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం

ఇందల్వాయి: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఇందల్వాయి బీఆర్‌ఎస్ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గన్నారం గ్రామానికి చెందిన రజకులు బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతూ, బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ నాయక్, నాయకులు దాసు, కుమార్, రఘు, తుకారం నాయక్, గడ్కోల్ శ్రీనివాస్, ఎంపీటీసీ లావణ్య, బీఆర్‌ఎస్ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించాలి



మేనిఫెస్టోను విడుదల చేస్తున్న నాయకులు

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్/డిచ్‌పల్లి: ప్రభుత్వరంగంలో విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేసి ప్రజలందరికీ ఉచితంగా అందించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పేర్కొన్నారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన బీఆర్‌ఎస్, బీజేపీలను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. నగరంలోని మున్నూరుకాపు కల్యాణ మండపంలో సోమవారం పీడీఎస్‌యూ, పీవైఎల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో 'స్టూడెంట్ యూత్ మేనిఫెస్టో'ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థలను నిషేధించాలన్నారు. విద్యారంగానికి బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు.యూనివర్సిటీలలో విద్యార్థి ఎన్నికలు నిర్వహించాలన్నారు. అలాగే డిచ్‌పల్లిలోనూ స్టూడెంట్, యూత్ మేనిఫెస్టోను విడుదల చేశారు. నాయకులు కార్తిక్, దేవిక, లహరి, పవన్, అక్షయ్, ఆకాష్, బండమీద నర్సన్న, భాస్కర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం




డిచ్‌పల్లి: అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ నిజామాబాద్ రూరల్ అభ్యర్థి కులాచారి దినేష్‌కుమార్ పేర్కొన్నారు. బీజేపీ ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి గిరిజనులు తరలివచ్చి సోమవారం దినేష్‌కుమార్‌ను కలిసి తమ మద్దతు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్‌నాయక్, డిచ్‌పల్లి వైస్‌ఎంపీపీ కులచారి శ్యాంరావు, అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, బిలోజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్టులో సోమవారం ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రభుదాస్, హెడ్ కానిస్టేబుల్ మధుకర్, బీఎస్‌ఎఫ్ జవాన్లు ఉన్నారు.

పరీక్ష ఫీజులను మాఫీ చేయాలి



సాక్షి ప్రతినిధి, నిజామాబాద్/ఖలీల్‌వాడి: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులందరికీ పరీక్ష ఫీజులను మాఫీ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కళాశాల ఎదుట వారు విద్యార్థులతో కలిసి ధర్నా చేశారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, నగర అధ్యక్షుడు ఎస్‌కె అఫ్సర్ మాట్లాడుతూ.. ఉచిత విద్యను అందించాల్సిన ప్రభుత్వాలు, అధికారులు విద్యార్థులపై పరీక్షల పేరిట ఫీజుల భారాన్ని మోపడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ కళాశాలలో సైతం ప్రైవేటు కళాశాలల మాదిరి ఫీజులు వసూలు చేయడం సరికాదన్నారు. వెంటనే రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కళాశాల, యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి రుసుము లేకుండా విద్యను అందించాలని డిమాండ్ చేశారు. నాయకులు రాజేశ్వర్, వేణు, సలీం, చరణ్, సందీప్, నాగేష్, నజీర్, మంగా, ప్రదీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ గ్రామంలో సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యాలయాన్ని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ వీ గంగాధర్‌గౌడ్ ప్రారంభించారు. నాయకులు చింత శ్రీనివాస్‌రెడ్డి, దండుగుల సాయిలు, రాజ్‌కుమార్, ప్రమోద్, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

భూపతిరెడ్డికి మద్దతు తెలపలేదు

డిచ్‌పల్లి: రూరల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతిరెడ్డికి తాము ఎలాంటి మద్దతు ప్రకటించలేదని మండలంలోని కమలాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ) సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం 'సాక్షి'లో భూపతిరెడ్డికి వీడీసీ మద్దతు వార్తపై వారు వివరణ ఇచ్చారు. గ్రామంలోని హనుమాన్ ఆలయ పునఃనిర్మాణం కోసం విరాళం అడిగేందుకు భూపతిరెడ్డిని కలిశామని, ఎన్నికల్లో మద్దతు ఇస్తామని చెప్పలేదని స్పష్టం చేశారు. తమకు అన్ని పార్టీల నాయకులు సమానమేనని వీడీసీ సభ్యులు తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

డిచ్‌పల్లి: మండలంలోని దూస్‌గాం జెడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ సహారా, నిజామాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజన ప్లేట్లు, జామెట్రి బాక్సులు, బిస్కెట్లు, అరటిపండ్లు అందజేశారు. లయన్స్‌క్లబ్ సభ్యుడు నవీన్ దంపతుల కుమార్తె త్రిష పుట్టిన రోజు సందర్భంగా వితరణ చేసినట్లు లయన్స్ క్లబ్ సహారా జోన్ చైర్మన్ ఉదయ సూర్యభగవాన్ తెలిపారు.

మరమ్మతులు పూర్తి

నిజామాబాద్ సిటీ: నగరంలోని నీలకంఠేశ్వర ఆలయం ఆవరణలో ప్రదక్షిణ మార్గానికి భక్తుల విరాళాలతో మరమ్మత్తులు పూర్తయ్యాయి. త్వరలో ఆలయ ఆవరణలోని అంజనేయ స్వామి గుడి వరకు ఓ భక్తుడు షెడ్డు వేయించనున్నారు. ఈ పనులు త్వరలో మొదలు కానున్నాయి.

బీసీ ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలి

సుభాష్‌నగర్: ప్రజాస్వామిక తెలంగాణ, బడుగులకు సామాజిక న్యాయం బీసీలకు రాజ్యాధికారం కోసం బీజేపీ నిర్వహిస్తున్న బీసీల ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ ఒక ప్రకటనలో కోరారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నేడు నిర్వహిస్తున్న బీసీ ఆత్మగౌరవ సభకు ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని తెలిపారు.

ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విధులు నిర్వర్తించారు. అనంతరం ఉత్తమ బోధన చేసిన విద్యార్థి ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ నర్సయ్య బహుమతులను అందజేశారు.

15న డిచ్‌పల్లి మండల సమావేశం

డిచ్‌పల్లి: మండలకేంద్రంలో ఈ నెల 15న ఎంపీపీ గద్దె భూమన్న అధ్యక్షతన డిచ్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

19న విజేతలకు బహుమతుల ప్రదానం

నిజామాబాద్ సిటీ: నగరంలో ఈ నెల 19న(ఆదివారం) జాతీయస్థాయి మందారం కథల పోటీ 2023 విజేతలకు బహుమతులు ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు మందారం సాహిత్య సమాఖ్య కన్వీనర్ దారం గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో దారం గంగాధర్ రచించిన తిత్లి కథల పుస్తకావిష్కరణ, తొగర్ల సురేష్ రచించిన కోనేరు దీర్ఘకవిత పుస్తకావిష్కరణలు నిర్వహిస్తామన్నారు.

కొత్త క్లబ్‌ల నిర్వహణ అభివృద్ధిపై శిక్షణ తరగతులు

నిజామాబాద్ సిటీ: హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి రోటరీ జిల్లా 3150 గవర్నర్ డాక్టర్ శంకర్‌రెడ్డి బుసిరెడ్డి ఆధ్వర్యంలో కొత్త క్లబ్‌ల నిర్వహణ అభివృద్ధి అంశాలపై ప్రణాళికలతో కూడిన శిక్షణ తరగతులను నిర్వహించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు.క్లబ్ ప్రతినిధులు కట్కం శ్రీనివాస్, వి శ్రీనివాసరావు, జితేంద్ర మాలానీ, జ్ఞానప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మా ఊరి పొలిమేర-2 -11.00.10.30
	భగవంత్ కేసరి -1.30, 7.20
	విధి(తెలుగు)-4.30
స్క్రీన్-2	లియో(తెలుగు)- 1.40 ,10.20
	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.40
	ఘోస్ట్(తెలుగు)-7.30
స్క్రీన్-3	కీడా కోలా(తెలుగు)-10.40,1.40, 4.40, 7.30, 10.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	నరకాసుర(తెలుగు)-10.35
	కోలా(తెలుగు)-1.35 7.40
	భగవంత్ కేసరి(తెలుగు)-4.15
	ఘోస్ట్(తెలుగు)-10.20
స్క్రీన్-2	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-1.15, 7.30,10.20 -లియో(తెలుగు)-4.05
స్క్రీన్-3	మా ఊరి పొలిమేర-2 -10.30
	విధి(తెలుగు)-1.20
	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.45
	కృష్ణ ఘట్టం(తెలుగు)-7.10
స్క్రీన్-4	శంకర్ దాదా ఎంబీబీఎస్ -9.40
	ఘోస్ట్(తెలుగు)-1.15
	నరకాసుర(తెలుగు)-4.10
	లియో(తెలుగు)-7.10
	భగవంత్ కేసరి(తెలుగు)-10.35
దేవి	మా ఊరి పొలిమేర-2(తెలుగు)
నటరాజ్	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	కీడా కోలా(తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,200	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	57,350		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
జిర్నికాయ	60	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్